# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 9, మార్చి 2026




# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

* అలరించిన మహిళా దినోత్సవ వేడుకలు
* ముఖ్యఅతిథిగా హాజరైన ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత

తాండూర్, మార్చి 8, ప్రభాతవార్త

మహిళలు వంటింటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత అన్నారు. గోలేటి ఆఫీసర్ల క్లబ్‌లో బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. కలెక్టర్‌కు సింగరేణి సేవా సమితి సభ్యులు కోలాటం ఆడుతూ స్వాగతం పలికారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్య కోర్సులు నేర్చుకున్న మహిళలకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. మహిళలు, చిన్నారుల నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిఎం విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ టిబ్రేవాల్ సతీమణి ఆర్తి, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎం.పద్మ విజయ భాస్కర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి తిరుపతి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్ సీనియర్ సేవా సభ్యులు సొల్లు లక్ష్మి, శంకరమ్మ, కోమల తదితరులు పాల్గొన్నారు.

## 14 సంవత్సరాల వయస్సు నిండిన

# ప్రతి బాలికకు వాక్సినేషన్

★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, మార్చి 8, ప్రభాతవార్త



14 సంవత్సరాల వయసు నుండి 15వ సంవత్సరంలో ఉన్న బాలికలు హెచ్‌పివి వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్, చైర్‌పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరిలతో కలిసి హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రుల సమక్షంలో వారి అనుమతితో బాలికలకు వ్యాక్సిన్ అందించాలని, వ్యాక్సిన్ తీసుకోవడం వలన ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముందస్తు చర్యలలో భాగంగా ఈ వ్యాక్సిన్ పిల్లలకు ఇవ్వడం వలన రేపటి తరాలు బాగుంటాయని అన్నారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, మిగతా 2లో..

## మార్కుల భయం.. పరీక్షల టెన్షన్...

# విద్యార్థి బలవన్మరణం

★ సారీ మమ్మీ.... ఐ లవ్ యు డాడీ... అని సూసైడ్ నోట్..

మందమర్రి, మార్చి 8, ప్రభాతవార్త

పరీక్షల ఒత్తిడిని తట్టుకోలేక పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన మందమర్రి పట్టణంలో చోటు చేసుకుంది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి పట్టణంలోని సీఎస్పీ రోడ్డుకు చెందిన క్యాతన సత్యనారాయణ కుమారుడు క్యాతన్ తనై (16) స్థానిక సింగరేణి హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. ప్రస్తుతం వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనట్లు తెలుస్తోంది. ఎంత చదివినా మంచి మార్కులు రావేమోనన్న భయం, కేవలం పాస్ మార్కులు మాత్రమే వస్తాయేమోనన్న ఆందోళనతో గత కొద్ది రోజులుగా తల్లిదండ్రుల వద్ద తన ఆవేదన వ్యక్తం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 5.48 గంటల సమయంలో తండ్రి సత్యనారాయణ తనైను నిద్రలేపి చదువుకోవాలని చెప్పి వెళ్లినట్లు తెలిపారు. అనంతరం ఉదయం సుమారు 6.45 గంటల సమయంలో కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు వద్ద ఇనుప పైపుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని ఉన్నట్లు గుర్తించారు. వెంటనే కిందకు దించి చూడగా మిగతా 2లో..





# రాజకీయ కక్ష్య వేధింపులకు పాల్పడుతూ అక్రమ కేసులు నమోదు

✢ న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంది: బాల్క సుమన్

– క్యాతన్‌పల్లి, మార్చి 8, ప్రభాతవార్త

2లో..

# రాగి తీగలు చోరీ చేస్తున్న దొంగల ముఠా అరెస్ట్

తాండూర్, మార్చి 8 ప్రభాతవార్త :

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి, అల్యూమినియం తీగలను చోరీ చేసి అమ్ముకుంటున్న దొంగల ముఠా సభ్యులను తాండూర్, మాదారం పోలీసులు అరెస్టు చేశారు. మాదారం పోలీస్‌స్టేషన్‌లోని సిఐ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాండూర్ సిఐ దేవయ్య మిగతా 2లో..



# 14 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి బాలికకు వాక్సినేషన్

(మొదటిపేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, మార్చి 6వ తేదీకి ముందు అందిన ధ్రువపత్రాలు, నిర్మాణ అనుమతులు, కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్, ఇతర శాఖల సంబంధిత దరఖాస్తులకు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు ఇతర కార్యక్రమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అంతర్గత రహదారుల విస్తరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తలపెట్టిన పనులను వేసవిలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అంతర్గత రహదారుల ప్రక్కనగల పిచ్చి మొక్కలు తొలగింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం ప్రజాపాలన

ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 4, 10 వార్డులలో కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు.

## మహిళల అభివృద్ధి ద్వారానే సమాజ ప్రగతి సాధ్యం: మేయర్ ధర్ని మధుకర్

**- ఎస్ఆర్ఆర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



**నస్పూర్, మార్చి 8, ప్రభాతవార్త**

మహిళల అభివృద్ధి ద్వారానే సమాజ ప్రగతి సాధ్యమని మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఏఎస్ఆర్ఆర్ నగర్‌లోని ఎస్ఆర్ఆర్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నస్పూర్ ఎంఈఓ పద్మజ, ఎంఆర్వో దేవేంద్ర, మహిళా ఏఎస్ఐ శకుంతల, ఏఎన్ఎంలు అనిత, తిరుపతమ్మలను పాఠశాల యాజమాన్యం గౌరవించింది. సేవా రంగంలో మహిళలు అందిస్తున్న సహకారం మరువలేనిదని మేయర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన నాటకాలు, జానపద గేయాలకు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల కరస్పాండెంట్ పెట్టం మల్లేష్, ప్రిన్సిపాల్ రెగళ్ళ ఉపేందర్ నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ క్రె శ్రీనివాస్, ఉపాధ్యాయుడు సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- ఎంఎంసి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ**



**జన్నారం, మార్చి 8, ప్రభాతవార్త**

విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని ఎమ్మెసి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఎమ్ఈవో ఎన్. విజయ్ కుమార్ అన్నారు. జన్నారం మండలం లోని రేండ్లగూడెం ఎంపియుపిఎస్ పాఠశాలకు దిక్సూచి ఫౌండేషన్ రూపకర్త భూముల రంజిత్ కుమార్ ఒక కంప్యూటర్, రెండు ల్యాప్ టాప్‌లను విరాళంగా అందజేశారు. శనివారం నాడు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఎమ్ఈవో నడిమెట్ల విజయ్ కుమార్, రేండ్లగూడ సర్పంచ్ అల్లం మాధవి రవి ముఖ్య అతిథులుగా హాజరై కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులకు దిక్సూచి ఫౌండేషన్ వాలంటీర్లు ప్రతీ శనివారం నాడు జూమ్ అలాగే యూ ట్యూబ్ ద్వారా లైవ్‌లో తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలను చాలా పటిష్టంగా తయారయ్యాయని, అందుకే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని విషయాలు, అన్ని రంగాల్లో ముందుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన కూడా చాలా బాగుంది అని అన్నారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే టాప్ లో నిలుస్తున్నారు, తల్లిదండ్రులు గమనించాలి అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ఇరువురు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కిషన్, జె. విమల, జి. సుజాత, జి. శ్రీలత, ఎమ్. నర్సయ్య, ఎమ్. మంజుల, జి.రోజా, మండలంలోని ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బాలుర పాఠశాల మైదానంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, మార్చి 8, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో ఫిట్నెస్ సెంటర్, ఓం అష్టోత్తర యోగా పీట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా శక్తిని స్ఫూర్తిగా తీసుకుని ప్రముఖ మహిళలను సన్మానించడంతో పాటు వారి సాధనలను కొనియాడారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ మహిళల సాధికారతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళల హక్కులు, సమానత్వం, భద్రతపై అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించారు. మహిళల సామర్థ్యాన్ని గుర్తించి వారికి ప్రోత్సాహం అందించాలని వక్తలు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లాలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. ఈ వేడుకలు మహిళల ఐక్యతను, ధైర్యాన్ని మరింత పెంచాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. సమాజంలో మహిళల స్థానాన్ని ఉన్నతం చేయడమే లక్ష్యమని అందరూ ఏకగ్రీవంగా చెప్పారు. కార్యక్రమం చివరి వరకు వరకు ఉత్సాహంగా సాగింది. మహిళా దినోత్సవ సందేశం సమానత్వం, సాధికారత, గౌరవం అనే థీమ్‌తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రీతి అగర్వాల్, నీతి అగర్వాల్, గొర్ల లావణ్య, గ్రౌండ్ అమ్మ రాజమ్మ, ఫిట్నెస్ సెంటర్ సభ్యులు ఆంజనేయులు, ఓం అష్టోత్తర యోగా పీట్ ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్, గోపాల్, అనిల్, శ్రీశైలం, బాక్సింగ్ కోచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చేయూత.. విద్యార్థులకు ప్రోత్సాహం

**- మేరగూడలో రాబిన్ హుడ్ ఆర్మీ సేవలు**

**పెంచికల్‌పేట్, మార్చి 8, ప్రభాతవార్త :**

దూర గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలకు తోడుగా నిలుస్తూ రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామ హ్యాబిటేషన్ మేరగూడ గిరిజన గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు విద్యా సహాయం అందించారు. హైదరాబాదుకు చెందిన దాతల సహకారంతో పూర్తిగా నిధులు లేని స్వచ్ఛంద సేవా సంస్థగా పనిచేస్తున్న రాబిన్ హుడ్ ఆర్మీ రూరల్ సీఐ కుమార స్వామి, పెంచికల్ పేట్ పోలీసుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 14 మంది గిరిజన విద్యార్థులకు సీజీఐ సాఫ్ట్వేర్ కంపెనీ సహకారంతో అధ్యయన సామాగ్రి కిట్లు అందజేశారు. అదే విధంగా మేరగూడ గ్రామంలోని 50కి పైగా గిరిజన కుటుంబాలకు హైదరాబాదుకు చెందిన వ్యక్తిగత దాతల సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. కేజీబివి బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు 150 కి పైగా శానిటరీ న్యాప్కీన్లు అందజేయగా, 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్ష కీట్లు జగతి పౌండేషన్ సహకారంతో అందించారు. ఈ కార్యక్రమానికి రూరల్ సీఐ కుమార స్వామి, పెంచికల్ పేట్ ఎస్సై అనిల్ కుమార్ ప్రత్యేక సహకారం అందించడంతో కార్యక్రమం విజయవంతం అయినట్లుగా రాబిన్ హుడ్ సంస్థ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ సభ్యులు బుసారపు రమేష్, నవీన్, సుధమాధురి, కరీం, లక్ష్మి, ఎల్లూర్ గ్రామ సర్పంచ్ చప్పిడి రవీందర్, ఉప సర్పంచ్ నారాయణ, చప్పిడి సత్యనారాయణ, బాపు తదితరులు పాల్గొన్నారు.

### మార్కుల భయం.. పరీక్షల టెన్షన్...

## విద్యార్థి బలవన్మరణం

(మొదటిపేజీ తరువాయి)

అప్పటికే తనై మృతి చెందినట్లు తెలిసింది. సంఘటన స్థలంలో పోలీసులు ఒక సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో "సారీ మమ్మీ, ఐ లవ్ యు డాడీ, సారీ శ్రీనిధి" అని రాసి ఉన్నట్లు తెలిపారు. చదువు విషయంలో ఎదురైన మానసిక ఒత్తిడే తన కుమారుడు ఈ అఘాయిత్యానికి పాల్పడటానికి కారణమై ఉంటుందని తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## రాజకీయ కక్ష్య వేధింపులకు పాల్పడుతూ అక్రమ కేసులు నమోదు

**క్యాతన్‌పల్లి, మార్చి 8, ప్రభాతవార్త**

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక వివాదంలో రాజకీయ కక్ష్య వేధింపులకు పాల్పడుతూ, పోలీసుల సహాయంతో బి.ఆర్.ఎస్ నాయకుల పై అక్రమ కేసులు నమోదు చేసి, మంత్రి వివేక్ అన్యాయంగా జైలు పాలుచేశాడని చెన్నూరు మాజీ ఎం.ఎల్.ఏ, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. 14 రోజుల రిమాండ్ అనంతరం కోర్టు షరతులతో కూడిన బైల్ మంజూరు చేసింది, ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ వచ్చి సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమంగా కేసులు పెట్టి, జైల్లో నిర్బంధించి చిత్ర హింసలు పాలుచేసిన న్యాయం ఓడిపోదని అన్నారు. ఎన్నికల్లో సి.పి.ఐ పార్టీ తో కలిసి బి.ఆర్.ఎస్ పార్టీ 14 సీట్లు సాధించి చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికను అడ్డుకొని మంత్రి రాక్షస ఆనందం పొందుతున్నాడని అన్నారు. పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా తీర్పు కు కట్టుబడి ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాతన్ పల్లి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని కోరారు. న్యాయ వ్యవస్థ పై పూర్తి నమ్మకంతో ఉన్నామని, పోలీసులు పెట్టిన అక్రమ కేసుల నుంచి తప్పక బయటపడతామని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## రాగి తీగలు చోరీ చేస్తున్న దొంగల ముఠా అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

కేసు వివరాలు వెల్లడించారు. తాండూర్, బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట మండలలోని పలు గ్రామాలో వ్యవసాయ మోటర్లు, విద్యుత్ ట్రాన్స్ఫర్లు వద్ద నిందితులు పగలు రెక్కి నిర్వహించి రాత్రివేళలో ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం చేసి అందులోని రాగి, అల్యూమినియం, తీగలను చోరీ చేసేవారు. గత కొన్ని నెలలుగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు మండలలో 21 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి, అల్యూమినియం తీగల చోరికి పాల్పడ్డారు. ఇటీవల తాండూర్ మండలం నీలాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాదారం పోచమ్మ ఆలయ ముందు గల మంచినీటి పథకానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ను నిందితులు ధ్వంసం చేసి రాగి తీగలను ఎత్తుకెళ్లారు. దీంతో మాదారం ఎస్సై సౌజన్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది రాము, రాజేశ్, నరేష్ ప్రత్యేక బృందంగా ఏర్పడి అనుమానుతులపై నిఘా పెట్టి గాలింపు చర్యలు చేపట్టారు. తాండూర్ రాజీవనగర్ కు చెందిన మంతెన మల్లేష్, మాదారం త్రీ ఇంక్లైన్ చెందిన దర్శనాల రమేష్, దూట వంశీ, దుర్గం మల్లేష్, ద్వారకాపూర్ కు చెందిన జవ్వాజి రమేష్, శ్రీరాంపూర్ కు చెందిన పస్తం శ్రీనివాస్, కిష్టంపేట కు చెందిన తోడేటి వెంకటి, తంగళ్లపల్లికి చెందిన కొడిపె సాయి కిరణ్, తురుపటి మల్లేష్, కోయ సురేందర్ కు మద్యానికి, జల్సాలు, వినోదాలకు, చెడు వ్యసనాలకు బానిసలై సులువుగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో ముఠా సభ్యులుగా ఏర్పడ్డారు. అనుమానస్పదంగా తిరుగుతున్న ముఠా సభ్యులను పట్టుకొని పోలీసులు విచారించారు. నిందితులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి, అల్యూమినియం తీగలను చోరీ చేసి అమ్ముకుంటున్నట్లు ఒప్పుకున్నారు. దీంతో వారి వద్ద నుండి సుమారు రూ.50 వేలు విలువ చేసే 32 కేజీల రాగి తీగలను స్వాధీనం చేసుకుని పదిమంది ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు. చోరికి పాల్పడుతున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మాదారం ఎస్సై సౌజన్య, పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు.

# కళలు, సంస్కృతిలో మహిళల పాత్ర అపారం

**మంచిర్యాల, మార్చి 8, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు కల్పన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ, మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి ధైర్యంగా ముందుకు సాగితే సమాజంలో మార్పుకు మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. భారతీయ సాంప్రదాయ కళల అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కూచిపూడి వంటి శాస్త్రీయ నృత్య కళలను మహిళలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తున్నారని తెలిపారు. కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప కళారూపమని చెప్పారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు కళలు, విద్య, సేవా కార్యక్రమాలలో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. చిన్నారులకు కూచిపూడి నృత్యాన్ని బోధిస్తూ భారతీయ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించడం తన లక్ష్యమని గురువు కల్పన తెలిపారు. అలాగే మహిళలు, బాలికలు కళలను నేర్చుకోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని ఆమె తెలిపారు. కళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి జీవితంలో ముందుకు సాగేందుకు ప్రేరణ కలిగిస్తాయని చెప్పారు. నృత్యం వంటి కళలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడి మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రతి మహిళ తన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని విద్య, కళలు, వృత్తి రంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, మహిళా సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని గురువు కల్పన అన్నారు.



శ్రీ నందిని నృత్యాలయం గురువు కల్పన

## ఈ నెల 16న పొనకల్ గ్రామ పంచాయతీలో వేలం పాట

**జన్నారం, మార్చి 8, ప్రభాతవార్త**

మండల కేంద్రములోని పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ లో ఈ నెల 16న ఉదయం పన్నెండు గంటలకు పంచాయతీ ఆవరణలో డైలీ, వీక్లీ మార్కెట్ యొక్క వేలం పాట నిర్వహించబడుతుంది అని గ్రామ పంచాయతీ ఈవో కె. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన మహిళలు

## మందమర్రిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మందమర్రి, మార్చి 8, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు గడ్డం రజిని, బత్తుల సరిత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళల హక్కులు, సాధికారత, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై వారు చర్చించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ఆనందోత్సాహాల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్**

**- సీసీసీ డంప్ యార్డ్‌లో చెలరేగిన మంటలు..**

**నస్పూర్, మార్చి 8, ప్రభాతవార్త**

వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ ఆదేశించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీసీసీ డంప్ యార్డ్‌లో ఆదివారం ఎండల తీవ్రత కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానిక కార్పొరేటర్ పుట్ట యశోద, ప్రజల ద్వారా సమాచారం అందుకున్న మేయర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించి అగ్నిమాపక యంత్రాన్ని పిలిపించారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు మేయర్ అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించారు. ఎండల తీవ్రత దృష్ట్యా మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మేయర్ సూచించారు. డంప్ యార్డ్ వద్ద ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. విపత్తు సమయంలో సకాలంలో స్పందించి మంటలను ఆర్పడంలో సహకరించిన ఫైర్ సిబ్బందిని అభినందించారు. డంప్ యార్డ్ చుట్టుపక్కల నివసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టిన మేయర్ ధర్ని మధుకర్‌ను స్థానిక ప్రజలు ప్రశంసించారు. ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు సిబ్బందితో కలిసి మేయర్ తీసుకున్న చర్యలు స్థానికులకు ఊరటనిచ్చాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, మార్చి 8, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జన్మభూమి నగర్‌లో ఉన్న శ్రిష్టి అపార్ట్మెంట్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అపార్ట్మెంట్ మహిళలు, కాలనీ వాసులు యువతులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సాధికారతపై ప్రత్యేకంగా చర్చలు నిర్వహించారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. మహిళల హక్కులు, విద్య, ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మహిళలను అభినందించారు. మహిళలు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల ఐక్యతకు ఈ వేడుకలు నిదర్శనంగా నిలిచాయి. సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి నగర్ కాలనీ మహిళలు అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. అతిథులు మహిళలను శాలువాలతో సత్కరించి, మహిళలు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ వేడుకలు స్నేహభావ వాతావరణంలో కొనసాగగా, అందరూ ఆనందంగా పాల్గొన్నారు. మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉంటూ సమాజంలో ముందుకు వెళ్లాలని తెలిపారు.

## ఇందన్‌పల్లిలో ఆధార్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం

**జన్నారం, మార్చి 8, ప్రభాతవార్త**

జన్నారం మండలం ఇందన్‌పల్లి గ్రామపంచాయతీలో ఈ నెల 9,10,11 తేదీల్లో ఆధార్ ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు జన్నారం పోస్టల్ శాఖ ఏఎస్పీ రామారావు తెలిపారు. ఈ శిబిరంలో ఆధార్ కార్డు తప్పుల సవరణ, ఫోటో అప్డేట్, చిరునామా మార్పు, ఫోన్ నెంబర్ లింక్, పుట్టిన తేదీ వంటి మార్పుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**హాజీపూర్, మార్చి 8, ప్రభాతవార్త**

ముల్కల్ల గ్రామానికి చెందిన మర్యాద చంద్రమోళి (51) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతూ, ఏ పని చేయకుండా ఉంటున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది, మనస్తాపంతో తన ఇంట్లో ఈనెల ఒకటో తేదీన రాత్రి అందాదా తొమ్మిది గంటల సమయంలో మోనోక్రోటోఫాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా, వెంటనే చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళి అడ్మిట్ చేశారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు. మృతుని తల్లి మర్యాద హనుమక్క దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. మృతుని కి ఇద్దరు భార్యలు. పెద్ద భార్య కు ఒక కూతురు, రెండో భార్యకు ఇద్దరు కూతుళ్లు సంతానం.

## వన్యప్రాణుల దప్పిక తీరుస్తున్న అటవీశాఖ

**వేమనపల్లి, మార్చి 8, ప్రభాతవార్త**

వేసవి నేపథ్యంలో వన్య ప్రాణుల సంరక్షణకై అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని బెల్లంపల్లి ఫారెస్ట్ డివిజనల్ అధికారి విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కుష్ణపల్లి అటవీ రేంజ్ అధికారి దయాకర్‌తో కలిసి ఒడ్డుగూడెం వెస్ట్ బీట్ సుంపుటం పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన సోలార్ పంప్‌ను తనిఖీ చేశారు. వేసవి కాలంలో వన్యప్రాణులకు నీటి కొరత లేకుండ సోలార్ పంపు ద్వారా నీటిని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి డిప్యూటీ రేంజ్ అధికారి రూపేష్, ఒడ్డుగూడెం అటవీ సెక్షన్ అధికారి బేగ్, ఎఫ్‌బీవోలు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



సోలార్ పంపును పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

## 13వ బెటాలియన్‌లో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**హాజీపూర్, మార్చి 8, ప్రభాతవార్త**

13వ బెటాలియన్‌లో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ పి. వెంకట రాములు మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకలు మహిళా శక్తికి, వారి చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి. ఉత్సాహంగా క్రీడా పోటీలు జరిగాయి. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళల కోసం ప్రత్యేకంగా పలు పోటీలను నిర్వహించారు. మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, తగ్గఫ్ వార్, వంటి పోటీలు నిర్వహించారు. ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కమాండెంట్ వెంకట రాములు స్వయంగా బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి రంగంలోనూ మహిళలు రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వరరావు, బెటాలియన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్. ఐ. సతీష్, ఎస్ డి ఆర్ ఎఫ్ ఆర్.ఐ. అశోక్, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



# లతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నవోదయ సైనిక్‌లో ఘనంగా వార్షికోత్సవం

**- విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు - మహిళా దినోత్సవం, గ్రాడ్యుయేషన్ వేడుకలు**

**మందమర్రి, మార్చి 8, ప్రభాతవార్త**



మందమర్రి పట్టణంలోని లతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నవోదయ సైనిక్ లయన్స్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రాథోడ్ రమేష్, డాక్టర్ కవిత అజయ్, మానసిక నిపుణులు, యూస్ కోచ్, అజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం, వార్షికోత్సవం కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు కూడా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను కూడా ఈ సందర్భంగా ప్రశంసించారు. రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ పరీక్షలో 138 మార్కులతో గౌరవ్ ఆల్ ఇండియా ర్యాంకును సాధించాడు. అలాగే సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో 300 మార్కులకు గాను 274 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 16వ ర్యాంకు, ఆల్ ఇండియా స్థాయిలో 1089వ ర్యాంకును సాధించాడు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 35 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చగా, మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ వారికి అభినందనలు తెలియజేసి అవార్డులు అందజేశారు. సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో లతా ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, మొత్తం 22 మంది విద్యార్థులు 200కు పైగా మార్కులు సాధించి సంస్థకు కీర్తి తీసుకువచ్చారని ప్రిన్సిపాల్ కె. లతానాగర్ తెలిపారు. మిలిటరీ స్కూల్‌లో సీటు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, పాఠశాల సిబ్బంది నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ కవిత అజయ్ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వారు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




మహిళలను శాలువాలతో సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్ రావు

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఉట్నూర్, మార్చి 8, ప్రభాతవార్త :**

మండలంలోని ఘనపూర్ గ్రామపంచాయతి లో ఘనంగా అ్నతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ముందుగా మహిళలకు శాలువాలతో సన్మానించి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్ రావు మాట్లాడుతూ.. మహిళలు కూడా పురుషుల కంటే ప్రతి రంగాలలో రానిస్తున్నారని వారికి గౌరవించడం పురుషుల బాధ్యతలు అన్ని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతి సర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం

**మందమర్రి, మార్చి 8, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం మహిళా శక్తిని గౌరవిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్‌కు ఎస్ఐ జి. నరేష్, ఇతర సహచర సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సమాజంలో శాంతిభద్రతలను కాపాడడంలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో కీలకమని అధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్‌ను సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్, ఇతర పోలీసు సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణలో మహిళా పోలీసులు పురుషులతో సమానంగా ధైర్యసాహసాలతో విధులు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అధికారులు అభినందించారు. మహిళలు తమ విధుల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, మహిళా పోలీసు సిబ్బందికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్టేషన్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్, ఏఎస్ఐ మజీద్ ఖాన్, స్టేషన్ రైటర్, కానిస్టేబుళ్లు, హోం గార్డులు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలి

**- సిపిఎం ఆధ్వర్యంలో వంటవార్పు చేసి నిరసన**

**తాండూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**




వంట గ్యాస్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు దాగం రాజారం డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపు ను నిరసిస్తూ ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కట్టెల పొయ్యి మీద వంటా వార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ.60 లు కమర్షియల్ సిలిండర్ ధర రూ.115 లు పెంచడాన్ని సిపిఎం పార్టీ ఖండిస్తున్నదన్నారు. ఇప్పటికే నిత్య వసర వస్తువుల ధరలు ఆకాశానంటుతుంటే, గ్యాస్ ధరలు పెంచి కేంద్రం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అదనపు భారం మోపిందన్నారు. కార్యక్రమంలో నాయకులు దుర్గం నాన్నయ్య, వేల్పుల శంకర్, లక్ష్మి, సుమ, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు ఉండకూడదని తీర్మానం

**తాండూర్, మార్చ్ 8 ప్రభాతవార్త :**

మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో బెల్ట్ షాపులు ఉండకూడదని సమావేశంలో మహిళలు ఏకగ్రీవంగా తీర్మానించారు. తడి, పొడి చెత్త గురించి అవగాహన కల్పించారు. అనంతరం మహిళలు మహిళల దినోత్సవం సంబురముగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పరపతిరావు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



బెల్ట్ షాపులు పెట్టకూడదని తీర్మానించిన మహిళలు

## ఘనంగా మహిళా దినోత్సవం

**తాండూర్, మార్చి 8, ప్రభాతవార్త :**

మండలంలోని రాజీవ్‌నగర్, అచలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు మామిడాల లలిత, మారిశెట్టి స్రవంతి ఆధ్వర్యంలోఆదివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచుల అధ్యక్షతన మహిళా గ్రామసభ నిర్వహించారు. మైక్రో ప్లాస్టిక్ ఉపయోగించడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, తడి పొడి చెత్త గురించి అవగాహన కల్పించారు. అనంతరం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి మహిళలు కేక్ కట్ చేశారు.



కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ లలిత, మహిళలు

## మైత్రి యోగా నేచర్ క్యూర్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**మంచిర్యాల, మార్చి 8, ప్రభాతవార్త**



మంచిర్యాల హైటెక్ సిటీలో గల మైత్రి యోగా నేచర్ క్యూర్ సెంటర్ లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేచర్ క్యూర్, యోగా వైద్యులు డా సమీర రెడ్డి, డా. సుకుమార్ కె.ఎన్. మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మహిళల రోజువారీ జీవితంలో ఆరోగ్యం, యోగా ప్రాధాన్యత గురించి వివరించారు. మహిళ కుటుంబానికి ఒక ప్రధాన స్థంభమని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటారని, కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. అందువల్ల మహిళలు యోగాను ఆచరించడం ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ రాజన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యానికి యోగా, నేచర్ క్యూర్ చికిత్సలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ యోగా నేర్చుకుని, నేచర్ క్యూర్ సూత్రాలను జీవితంలో అనుసరించాలని సూచించారు. అలా చేస్తే ప్రతి మహిళ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవలో పాల్గొంటున్న మహిళలను సన్మానించారు.



కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో డా. కొత్తపల్లి అనిత, డా. రమ్యను శాలువాతో సన్మానిస్తున్న సిబ్బంది

## కిమ్స్ మల్టీ స్పెషలిటి ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కాగజ్‌నగర్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషలిటి హాస్పిటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కొత్తపల్లి అనిత కేక్ కట్ చేసి, హాస్పిటల్ సిబ్బందికి మహిళా పేషంట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ సిబ్బంది డా. కొత్తపల్లి అనిత, డా. రమ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని ప్రతి మహిళా తన ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్, వైద్య బృందం మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత హెచ్‌పి వ్యాక్సినేషన్ ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా

## ఉచిత హెచ్‌పి వ్యాక్సినేషన్ ప్రారంభం

కాగజ్‌నగర్ రూరల్ ,మార్చి 8, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత ఎస్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణకు ముందస్తుగా వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వైద్యాధికారి సీతారాం మాట్లాడుతూ 14-15 బాలికలకు వ్యాక్సినేషన్ జిల్లా వ్యాప్తం గా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వేయడం జరుగుతుందన్నారు . దీనికోసం వారు ఆన్లైన్లో లేదా సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించా. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మూర్తులకు ఘన సన్మానం

సారంగాపూర్, మార్చి 08, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండలంలోని అల్లూరు గ్రామంలో మాతృమూర్తులకు ఘన సన్మానం చేశారు. గ్రామానికి సేవలందించిన మహిళలను సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వీడీసీ పెద్దలు, యువత ఆధ్వర్యంలో గౌరవించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మన సంస్కృతిలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, వారి వల్లనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబాలు, గ్రామాలు బాగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా మూర్తులను సన్మానించారు.



మహిళలను సన్మానిస్తున్న సర్పంచ్, గ్రామ పెద్దలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ షామీన్ సుల్తానా



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ డా. అనిత

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి...

**- మున్సిపల్ చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా**

కాగజ్‌నగర్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఆర్‌టి యు తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో అనురాధ బాయి అధ్యక్షతన స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ షహీన్ సుల్తానా ,వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అని రంగంలో రాణించాలని వ్యక్తిగత ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని పాఠశాల దశ నుంచి బాలికలకు చట్టాల గురించి ఆరోగ్యం గురించి కుటుంబ వ్యవస్థ గురించి ఉన్నత చదువులు గురించి మెలుకువలు నేర్పాలని అన్నారు.

అదే విధంగా వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి మార్గదర్శకులుగా ఉపాధ్యాయులు తయారు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ , వైస్ చైర్మన్ లకు ఉపాధ్యాయులు ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం వివిధ పాఠశాలల మహిళా ఉపాధ్యాయలకు సన్మానం చేశారు. మహిళా ఉపాధ్యాయులు ఆటపాటలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమత, సుజాత ,గంగాభవాని, అనురాధ భాయి, విజయ నిర్మల, శ్రీదేవి, ముంతాజ్ బేగం, సునిత,కవిత, భారతి, నాగరాణి, అన్ని రాణి,విజయ లక్ష్మి,వనిత, ఏటుకూరి శ్రీనివాసరావు, సునార్కర్ అనిల్ కుమార్, ఎనగంటి బిక్షపతి, జాడి దేవాజీ, పత్తి పాక శ్రవణ్ కుమార్,రతన్ గైన్, ఇందారపు ప్రకాష్, సాంబశివరావు,ముంజంపల్లి రమేష్, పోల దాసరి రాంచందర్, లాలజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళల పాత్ర సమాజానికి దిక్సూచి: సీఐ

పెంచికల్‌పేట్, మార్చి 8, ప్రభాతవార్త :



మహిళలు సమాజానికి మార్గదర్శకులని రూరల్ సీఐ కుమారస్వామి పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెంచికల్ పేట్ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ కుమార స్వామి మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి కుటుంబాలకు, సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నారని అన్నారు. మహిళల కృషి వల్లే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మహిళల పట్ల గౌరవంతో నడుచుకోవాలని స్వేచ్ఛ సమానతలను కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





సంబరాలు జరుపుకుంటున్న మహిళా ఉద్యోగులు

## మహిళా దినోత్సవ వేడుకల్లో తహశీల్దార్ సంధ్యారాణి

సారంగాపూర్, మార్చి 08, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సారంగాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ సంధ్యారాణి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజానికి మహిళే వెన్నెముక అని, స్త్రీ శక్తితోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మహిళలు లేనిదే సమాజం లేదని, వారు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని సూచించారు. ఎలాంటి వివక్షకు తావులేకుండా దేశాభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మండలంలోని వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం వేళ మాతృమూర్తికి గోవుల అప్పగింత

సారంగాపూర్, మార్చి 08, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సారంగాపూర్ మండలంలోని జాం గ్రామంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్ మహిష గోశాల నుంచి రెండు గోవులను తీసుకువచ్చి, గ్రామానికి చెందిన ఒక మహిళకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం గోవుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గోసంపదను వృద్ధి చేయాలనే సంకల్పంతో, మహిళా దినోత్సవం నాడు మాతృమూర్తికి వీటిని పెంచుకోవడానికి అప్పగించినట్లు తెలిపారు. తనకు గోవులను అందజేసినందుకు సదరు మహిళ కరిపే విలాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో 30 క్వింటాళ్ల పత్తి దగ్ధం

**- పంగిడిసోమారంలో అగ్నిప్రమాదం: రూ. 2 లక్షల మేర ఆస్తి నష్టం**

**- సకాలంలో స్పందించిన గ్రామస్తులు, పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు**

కోటపల్లి, మార్చి 08 ప్రభాతవార్త



కోటపల్లి మండలం పంగిడిసోమారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు వేల్పుల సంతోష్ తన ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు 30 క్వింటాళ్ల పత్తి షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి పత్తి నిల్వలకు అంటుకున్నాయి. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై నీటితో ఆర్పే ప్రయత్నం చేయడంతో మంటలు పక్క ఇళ్లకు వ్యాపించకుండా ఆగిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఏడాది కాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో ఇలా బూడిద అవ్వడం చూసి గ్రామస్తులు చలించిపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధిత రైతును ఆదుకోవాలని పంగిడిసోమారం గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కౌన్సిలర్లు

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- మహిళా దినోత్సవ కార్యక్రమంలో చైర్ పర్సన్ పద్మ**

**చెన్నూరు, మార్చి 8, ప్రభాతవార్త**

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించి, మహిళా శక్తిని చాటాలని చెన్నూరు మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి మహిళాశక్తి చాటాలన్నారు. పుర మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని, డ్వాక్రా సంఘాల మహిళలకు సోలార్ ప్లాంట్లు, మహిళ క్యాంటిన్లు, రుణ సదుపాయం కల్పించి, చేయూతనందిస్తుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది మహిళా కౌన్సిలర్లను ఘనంగా సత్కరించారు.



పిల్లలకు ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కశ్యప్ శ్రీవాత్సవ్

## భవాని పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జన్నారం, మార్చి 8, ప్రభాతవార్త**

జన్నారం మండలం రోటి గూడెం గ్రామంలో జన్నారం మండల కేంద్రము లోని భవాని పిల్లల హాస్పిటల్ డాక్టర్ కశ్యప్ శ్రీవాత్సవ్ ఆధ్వర్యంలో పిల్లల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో ఎనిమిది మందికి టెస్టులు జరిపారు అలాగే ముప్పై మందికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కశ్యప్ శ్రీవాత్సవ్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి టెస్టులు అయినా ఉచితంగా నిర్వహించి ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే మందులు కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లపల్లి గోపాల్, ఉప సర్పంచ్ గాజుల సత్తయ్య, పంచాయతీ సెక్రటరీ, ఎమ్‌పిటిసి, మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు, హాస్పిటల్ స్టాఫ్, కాంద్రపు రవీందర్, శ్రీనివాస్, హరీష్, నాగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఒక అద్భుతమైన శక్తి అని అందరూ గ్రహించాలి

**జన్నారం, మార్చి 8, ప్రభాతవార్త**



ప్రపంచంలోని ప్రతి మహిళ ఒక అద్భుతమైన శక్తి అని అందరూ గ్రహించాలి అని పలువురు ప్రజా ప్రతినిధులు అన్నారు. ఆదివారం నాడు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్, తపాలాపూర్ గ్రామాలలో మహిళా సర్పంచులు, సెక్రటరీలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లను అలాగే మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను గౌరవించిన చోట సంతోషాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎఎన్ఎం మాధవి, మహిళా ఉద్యోగులు వసంత, రాజమణి, సుశీల జన్నారం మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జాడి గంగాధర్, ఉప సర్పంచ్ వేముల నాగేష్, వార్డు మెంబర్లు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్‌కు పెంబి బ్లాక్ ఎంపిక

**నిర్మల్, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:**

నిర్మల్ జిల్లాలోని పెంబి బ్లాక్ జాతీయ స్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. నీతి ఆయోగ్ నిర్వహిస్తున్న ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్‌కు పెంబి బ్లాక్‌ను ఎంపిక చేశారు. మార్చి 9న విశాఖపట్నంలో నిర్వహించనున్న ఈ సెమినార్‌లో, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలను ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో పంచుకుంటారు. సౌత్ జోన్-3 పరిధిలోని ఆరు రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యే ఈ సదస్సుకు తెలంగాణ నుంచి కేవలం నిర్మల్, జోగులాంబ గద్వాల్ జిల్లాలు మాత్రమే ఎంపిక కావడం విశేషం. గిరిజన ప్రాంతమైన పెంబి మండలంలో ఒకప్పుడు తక్కువ అక్షరాస్యత, విద్యార్థుల డ్రాప్‌అవుట్‌లు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు ఉండేవి. అయితే, గత రెండేళ్లుగా ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. విద్యా వాలంటీర్ల నియామకం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, మోడల్ పరీక్షల నిర్వహణతో పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే అమ్మ రక్షిత, బాలశక్తి వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించి మెరుగైన ఆరోగ్య సేవలు అందించారు. రైతులకు మట్టి పరీక్ష కార్డులు అందించడం, అగ్రో ఫారెస్ట్రీని ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ రంగంలోనూ గణనీయమైన మార్పులు తెచ్చారు. 2024 డిసెంబర్‌లో నీతి ఆయోగ్ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 500 బ్లాకుల్లో పెంబి బ్లాక్ నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయానికి గుర్తింపుగా రూ.1 కోటి ప్రోత్సాహక నగదును కూడా అందుకుంది. ఈ నిధులతో మరింత మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమమైంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఈ సెమినార్‌కు హాజరై, పెంబి బ్లాక్ సాధించిన ప్రగతిని ఇతర జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక సెషన్‌లో వివరించనున్నారు. అన్ని శాఖల సమిష్టి కృషి, స్వయం సహాయక సంఘాల మహిళల చురుకైన భాగస్వామ్యం వల్లే ఈ విజయం సాధ్యమైందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు.






## విద్య కమిషన్ నివేదిక ఉపాధ్యాయులకు అవమానం

**ఉట్నూర్, మార్చి 8, ప్రభాతవార్త :**

విద్య కమిషన్ నివేదిక ఉపాధ్యాయులకు అవమానం అన్ని టీటీఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ చంద్రకాంత్ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన్న రౌండ్ టేబుల్ సమావేశంలో అయన మాట్లాడుతు..కొత్త పి ఆర్ సి ఇవ్వకుండా అడ్డుకోవడమే విద్య కమిషన్ అందించిన రిపోర్ట్ అన్ని మండి పడ్డారు.సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి ఆశ్రమ పాఠశాల సి ఆర్ టి, కేజీబీవీ, గురుకుల, యం ఆర్ సి, కాంప్లెక్స్ లలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ ను రెగ్యులగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్యామ్యూల్, డీటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగ్ రావు, టీటీఫ్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, రవి, జావీందర్, విజయ్, విద్యార్థి సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మారుగూడ నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభం

**ఉట్నూర్, మార్చి 8, ప్రభాతవార్త :**

మండలం లోని మారుగూడ నూతన గ్రామ పంచాయతీ భవనం,దేవుగూడ లో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. గ్రామస్తులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. అనంతరం మారుగూడలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం నూతన సర్పంచ్‌కి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవుగూడ లో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు ఆదివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడినభవనంను త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల అబివృద్ధి ప్రభుత్వ లక్ష్యం, ప్రతి గ్రామంలో కావలసిన భావనల నిర్మాణాలకు కృషి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భవనంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

## ప్రజాపాలన-ప్రగతి పాలన కార్యక్రమంలో శుభ్రత చర్యలు

**మందమర్రి, మార్చి 8, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మందమర్రి పట్టణంలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని పాల చెట్టు ప్రాంతంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసరాల్లో పేరుకుపోయిన చెట్ల పొదలను తొలగించి, మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు సిబ్బందితో కలిసి స్వయంగా పర్యవేక్షిస్తూ శుభ్రత పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, మాజీ పీసీసీ సభ్యులు గుడ్ల రమేష్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకం రాజు, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు వడ్లూరి సునీల్ కుమార్, మద్దిల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పాలిసెట్ మోడల్ గ్రాండ్ టెస్ట్ 2026 విజయవంతం

**మంచిర్యాల, మార్చి 8, ప్రభాతవార్త**

పదో తరగతి విద్యార్థుల ప్రతిభను పరీక్షించడం కోసం పటేల్ విద్యార్థి యువజన సంఘం పి.వి.వై.ఎస్ ఆధ్వర్యంలో సృష్టి ఇన్స్టిట్యూట్ వారి మద్దతుతో నిర్వహించిన పోలీసెట్ 2026 మెగా గ్రాండ్ టెస్ట్ విజయవంతం అయిందని రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ తెలిపారు.ఈ పరీక్షకు సుమారు 200 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను పరీక్షించుకున్నారని,విద్యార్థులు రాబోయే పోలీసెట్ పరీక్షకు సన్నద్ధం కావడానికి ఈ మోడల్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. పరీక్షను క్రమబద్ధంగా నిర్వహించడంలో నిర్వాహక కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, అదే విధంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాబోయే పోలీసెట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.వి.వై.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర నాయకులు నీరటి రాంప్రసాద్ పటేల్, రాకేష్ పటేల్,తిరుపతి పటేల్, ఆశిష్ కుమార్, విఘ్నేష్,ఉదయ్ పటేల్, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.